వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 29-05-2026

## గ్రామాలలో జోరందుకున్న ప్రైవేటు పాఠశాలల ప్రచారం

- అడ్మిషన్ల కోసం పోటాపోటీ ప్రచారం...
- ప్రభుత్వ పాఠశాలలపై కూడా పెరుగుతున్న ఆసక్తి
- నాణ్యమైన విద్య కోసం తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పు



3



# ప్రజా పాలనలో సౌర క్రాంతి

## గ్రీన్ ఎనర్జీ హబ్ గా తెలంగాణ

- బోనకల్, కొడంగల్ మండలాల్లో సంపూర్ణ సోలరైజేషన్
- అన్నదాతకు 'సోలార్' సిరి
- సాగుతో పాటు అదనపు ఆదాయమే ప్రభుత్వ లక్ష్యం!
- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం...
- రైతు కన్నీళ్లు తుడవడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- మొక్కజొన్న కొనుగోళ్లకు ₹5,000 కోట్లు నిధుల విడుదల
- హరీష్ రావు .. కట్టుకథలు మానుకోండి
- మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

2

బోనకల్,మే 28,(డీడీ9 వార్త) : రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ హిత ఇంధన వనరులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మండలం గార్లపాడు గ్రామంలో మీడియాతో మాట్లాడారు. అంతకుముందు చిన్నబీరవల్లి గ్రామంలో మోడల్ సోలార్ విలేజ్ లో భాగంగా ఇంటింటి పైకప్పు పై ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తుని ప్రారంభించారు. తరువాత గార్లపాడు గ్రామంలో రైతు వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసుకున్న సోలార్ పంపుసెట్లను ఆయన ప్రారంభించారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా బోనకల్, కొడంగల్ మండలాలను పైలట్ ప్రాజెక్టు కింద సంపూర్ణ సోలరైజేషన్ మండలాలుగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## అన్నదాతల సేవలో పోలీసు బాసులు



- ములుగు, భూపాలపల్లి జిల్లాలలో పోలీసుల సేవలు
- రైతన్నలకు భరోసానిస్తున్న పోలీసు యంత్రాంగం
- వరి ధాన్యం తరలింపులో పోలీసులదే కీలక పాత్ర
- ఒక్క ఫోన్ కాల్ తో స్పందిస్తున్న పోలీసులు

4

## పుస్తకాల దోపిడీపై ఏఐఎస్ఎఫ్ ఫైర్

- అధిక ధరలు వసూలు చేస్తే ఆందోళనలు తప్పవని హెచ్చరిక
- ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు హెచ్చరిక ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

3



# ప్రజా పాలనలో సౌరక్రాంతి



**బోనకల్,మే 28,(డీడీ9 వార్త) :**

రైతుల పొలాల్లో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ పంప్ సెట్ల పనితీరును ఆయన పరిశీలించారు. ఇవి కేవలం నీటిని అందించడమే కాకుండా, మిగులు విద్యుత్ ద్వారా రైతులకు అదనపు ఆదాయాన్ని అందిస్తాయని డిప్యూటీ సీఎం చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటును తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల కరెంటు ఖర్చు తగ్గడమే కాకుండా, నెలవారీగా సుమారు ₹500 వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. రెడ్కో సంస్థ రూపొందించిన ప్రత్యేక సోలార్ షెడ్లను ఆయన అభినందించారు. ఇవి పొలాల్లో విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా, రైతులకు విశ్రాంతి గదులుగా, సామాగ్రి దాచుకునే షెడ్లుగా ఉపయోగపడతాయన్నారు. రైతులకు సాగుతో పాటు విద్యుత్ ద్వారా ఆదాయం రావాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని.. ఆ సంకల్పంతోనే పని చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. బోనకల్ మండలంలో రూఫ్ టాప్ సోలార్ పనులు 40% నుంచి 50% వరకు పూర్తయ్యాయని అన్నారు. అగ్రికల్చర్ పంప్ సెట్ల ఏర్పాటు ప్రక్రియ వేగంగా జరుగుతోందని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణను గ్రీన్ ఎనర్జీ హబ్ గా మార్చే దిశగా ఈ ప్రాజెక్టులు మైలురాళ్లుగా నిలుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత:

ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం గ్రామంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మరొకసారి ఆయన గుర్తు చేశారు. ఈ ప్లాంట్ల నిర్వహణ, యాజమాన్య బాధ్యతలను మహిళలే చూసుకుంటూ స్వయం సమృద్ధి సాధించేలా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. ఈ సోలార్ ప్రాజెక్టు ద్వారా మహిళా సంఘాలకు ఏడాదికి 4.5 నుంచి 5 లక్షల రూపాయల వరకు ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో రెండు 1,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తును ఇందిరా మహిళా శక్తి సంఘాలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

### సోలార్ మోడల్ గ్రామాలు:

రాష్ట్రంలో దాదాపు 81 గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా ప్రకటించి, అక్కడ పనులు వేగంగా చేపడుతున్నారు. రైతులు, గృహ వినియోగదారులు ఈ సోలార్ పథకాలను వినియోగించుకుని, పంటతో పాటు విద్యుత్ ద్వారా ఆదాయం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

### రైతుల సంక్షేమమే ధ్యేయం

రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, కానీ కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుంటోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు ఇతర మంత్రులు స్వయంగా ఢిల్లీ వెళ్లి విన్నవించినా, కేంద్రం పెడచెవిన పెడుతోందని విమర్శించారు.

### రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ వినియోగం:

రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగినప్పటికీ ప్రభుత్వం తీసుకున్న పకడ్బందీ చర్యల వల్ల ఎక్కడా అంతరాయం కలగలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 2023-24లో విద్యుత్ పీక్ డిమాండ్ 15,000 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం అది 18,542 మెగావాట్లకు చేరుకుందన్నారు. కేవలం రెండున్నర ఏళ్లలోనే సుమారు 3,542 మెగావాట్ల అదనపు డిమాండ్ పెరిగినా.. ప్రజలకు ఎక్కడ పవర్ కట్లు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన వివరించారు.

**ముందస్తు ప్రణాళిక:** ట్రాన్స్ మిషన్ వ్యవస్థను బలోపేతం చేయడం, కొత్త ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ ఉత్పత్తిని అంచనాలకు అనుగుణంగా పెంచడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్ల వల్ల ప్రజలకు నాణ్య మైన విద్యుత్ అందించగలుగుతున్నామని ఆయన తెలిపారు.

### ధాన్యం కొనుగోలులో కేంద్రం అలసత్వం:

రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదేనని ఆయన స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పలుమార్లు కేంద్ర మంత్రులను కలిసి విన్నవించినా, కేంద్రం నుంచి సరైన స్పందన లేదని ఆయన విమర్శించారు.

**వ్యవసాయ అభివృద్ధి:** నాణ్యమైన విద్యుత్ సరఫరా వల్ల రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి భారీగా పెరిగిందన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనమని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

### విద్యుత్ రంగంలో సంస్కరణలు:

నాణ్యమైన విద్యుత్తును అందించడం ద్వారా వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో ఉత్పత్తిని పెంచాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రజాప్రభుత్వం విద్యుత్ రంగంలో నిరంతరం పరిశోధనలు చేస్తూ, అధునాతన సాంకేతికతను ప్రజలకు చేరువ చేస్తోందని తిప్పారు. ముఖ్యంగా రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రాధాన్యతని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

### తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది:

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన స్పష్టంగా ప్రకటించారు.కళ్లాల్లో రైతుల కన్నీళ్లు చూడకూడదనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం కృతనిత్యంతో పని చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తడిసిన ధాన్యాన్ని కనీస మద్దతు ధర (MSP) తోనే ప్రభుత్వం సేకరిస్తోందని తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్లు: రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోళ్ల కోసం ఆర్థిక శాఖ నుంచి 5,000 కోట్ల రూపాయల ఇచ్చినట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు.

### ఖరీఫ్ మరియు రబీ కొనుగోళ్ల వివరాలు:

ఖరీఫ్ 2025-26: కేంద్ర ప్రభుత్వం 60 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని విధించగా, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే 71.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిందన్నారు. రబీ 2025-26కు సంబంధించి కేంద్రం 51.60 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని ఇవ్వగా, ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిందన్నారు. ఈ సీజన్ చివరి నాటికి 75 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని చేరుకుంటామని చెప్పారు. "బిజెపి నాయకులు మాయ మాటలతో రైతులను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. కేంద్రం తన వైఖరి మార్చుకోకపోతే తెలంగాణ రైతులు ఉత్తర భారతదేశ రైతుల తరహాలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని ఆయన హెచ్చరించారు. వార్తల్లో ఉండేందుకే ప్రతిపక్షాల ప్రయత్నం: కేవలం వార్తల్లో ఉండటం కోసమే మాజీమంత్రి హరీష్ రావు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పదేళ్ల పాలన చూశాకే ప్రజలు వారిని ఇంటికి పంపించారని ఆయన విమర్శించారు. రైతులకు ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి బిఆర్ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారని భట్టి విక్రమార్క అన్నారు.

### బుద్ధి మార్చుకోని ప్రతిపక్షాలు

ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న రాజకీయ పార్టీలు, కొన్ని పత్రికలు వాస్తవాలను గమనించాలని ఆయన సూచించారు. రైతులకు అండగా ఉండటంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. కళ్లాల్లో పర్యటిస్తున్న

భారతీయ జనతా పార్టీ నాయకులు, కేంద్రం ఎందుకు ధాన్యాన్ని సేకరించడం లేదో రైతులకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రం కొనుగోలు చేసిన ప్రతి గింజను కేంద్రం తీసుకునేలా ఒత్తిడి తీసుకురావాలని ఆయన సూచించారు.

### రైతులకు ప్రోత్సాహం:

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని పండగలా చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఉచిత విద్యుత్ తో పాటు ఈసారి ధాన్యానికి మద్దతు ధరపై అదనంగా బోనస్ ఇస్తోందన్నారు. గత పదేళ్లుగా నిలిచిపోయిన మొక్కజొన్న కొనుగోళ్లను ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని తెలిపారు. మద్దతు ధరతో కొనుగోలు చేయడం వల్ల మొక్కజొన్న రైతులు కూడా ఎకరాకు రూ. 25,000 వరకు లాభపడ్డారని అన్నారు. రాష్ట్ర వనరులన్నింటినీ పోగు చేసి రైతులు, నిరుద్యోగ యువత, రాష్ట్ర అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర,ట్రాన్స్ కో సిఎండి కృష్ణ భాస్కర్,టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి,రెడ్కో వైస్ చైర్మన్ & ఎండి అనిల్,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్,గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ,ఎంపీడీఓ ఆర్ రమాదేవి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నాటి రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్న సర్పంచ్

- రూ. 3 కోట్ల తో అభివృద్ధి పనులు
- సిసి రోడ్ల ఏర్పాటు, డ్రైనేజీల క్లీనింగ్, నీటి ఎద్దడి నివారణ
- మంత్రి సీతక్క సహకారంతో మరింత అభివృద్ధి చేస్తా
- నల్లగుంట గ్రామ సర్పంచ్ భూక్య శ్రీదేవి శంకర్



**ములుగు, డీ డీ 9 వార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీదేవి శంకర్లు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీతక్క సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో తీసుకు వెళుతు న్నట్లు గ్రామ సర్పంచి తెలిపారు. గ్రామంలో ఇప్పటికే రూపాయలు మూడు కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వారు వివరిం చారు. రూపాయలు 80 లక్షలతో నల్లగుంట నుండి పూలమాటు వరకు సిసి రోడ్డు బిటి రోడ్లు ఏర్పాటు మరో 80 లక్షలతో నల్లగుంట గ్రామం నుండి గంపనిపల్లి గిరిజన గ్రామానికి ఐటీడీఏ నిధులతో రోడ్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే మరో కోటి రూపాయల నిధులను మంత్రి వెచ్చించి గ్రామంలో అంత ర్గత రోడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. రూపాయలు 35 లక్షలతో డ్రైనేజీ పనులు సిసి రోడ్ల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సీ కాలనీలో మాల కాలనీ మూడు మోటర్లు కొత్తవి ఏర్పాటు చేసి నీటి ఎద్దడి నివారణ కు కృషి చేస్తున్నామని అన్నారు. అలాగే హేమ్మగాని పల్లెలో మిషన్ భగీరథ ట్యాంకును మరమ్మతులు చేపడుతున్నామని ఆరు చేతిపంపు లను రిపేరు చేసినట్లు సర్పంచి వివ రించారు. గ్రామంలో 150 వీధిలైట్ లను రూపాయలు 40 వేలు కేటాయించి ఏర్పాటు చేశామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భం గా గ్రామ సర్పంచి భూక్య శ్రీదేవి శంకర్ ఆదాబ్ హైదరాబాద్ తో మాట్లాడుతూ నల్లగుంట గ్రామాన్ని మంత్రి సీతక్క సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఈ సం దర్భంగా ఆమె తెలిపారు.

# పుస్తకాల దోపిడీపై ఏఐఎస్ఎఫ్ ఫైర్

- అధిక ధరలు వసూలు చేస్తే ఆందోళనలు తప్పవని హెచ్చరిక
- ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు హెచ్చరిక ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం




.

**పెద్దపల్లి బ్యూరో, మే 28 (డిడి9 వార్త):**
ప్రైవేట్, కార్పొరేట్ పాఠశా లలు వర్క్‌బుక్స్, పాఠ్యపుస్తకాల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటే తీవ్ర ఆందోళనలు, దాడులు తప్పవని ఏఐఎస్ఎఫ్ పె ద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హెచ్చరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశా లలు విద్యను వ్యాపారంగా మార్చు కుని, తల్లిదండ్రుల భావోద్వేగాలను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నాయని ఆరోపించారు. ఏ పబ్లిషర్స్ ఎక్కువ కమిషన్ ఇస్తే వారి పుస్తకాలనే బలవంతంగా కొనిపిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. పాఠశాలలు సూచించిన దుకాణా ల్లోనే పుస్తకాలు కొనాలని ఒత్తిడి చేయడం సరికాదని, అన్ని బుక్ స్టాల్స్‌లో అన్ని పాఠశాలల పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉండేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేశారు.

తల్లిదండ్రుల ఆశలను క్యాష్ చేసుకుంటూ విద్యా సంస్థలు ధనా ర్జనే లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయ ని, రానున్న రోజుల్లో పాఠ్యపుస్తకాల ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గా అధిక ధరలకు పుస్తకాలు విక్ర యిస్తే సంబంధిత పాఠశాలలపై ఉద్యమాలు చేపడతామని హెచ్చ రించారు.

ఈ కార్యక్రమంలో గుండ్ల లక్ష్మీ ప్రసన్న, మాతంగి సాగర్, తడి గొప్పుల అనుప్ సాయి, గుడిసెల ప్రణీత్, అక్కపాక సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.





# గోదావరిఖని బస్టాండ్‌లో స్వచ్ఛతా–హరిత కార్యక్రమాలు

- ఎన్‌టీపీసీ–టీజీఎస్ఆర్టీసీ సంయుక్త ఆధ్వర్యంలో మొక్కల నాటకం
- పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన



**పెద్దపల్లి బ్యూరో, మే 28 (డిడి9 వార్త):**
పర్యావరణ పరిరక్షణ, ప్రజా పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఎన్ టి పి సి మరియు ఆర్టీసీ వారి సంయుక్త ఆధ్వర్యంలో గోదావరిఖ ని బస్టాండ్‌లో గురువారం మొక్కల నాటకం, స్వచ్ఛతా కార్యక్రమం ని ర్వహించారు.

ప్రజా ప్రదేశాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం లో ఎన్‌టీపీసీ ఉద్యోగులు, టీజీఎ స్ఆర్టీసీ ప్రతినిధులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొ న్నారు.

బస్టాండ్ పరిసరాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించ డంతో పాటు, స్వచ్ఛతా కార్యక్రమం లో భాగంగా వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజ లకు పరిశుభ్రత, వ్యక్తిగత హైజీన్, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎన్‌టీపీసీ అధికారులు మాట్లాడుతూ.., పర్యావరణ పరిరక్షణ, ప్రజా పరి శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజాన్ని మరింత స్వచ్ఛంగా, హరితంగా తీర్చిదిద్దే దిశగా ఇలాంటి కార్యక్రమాలు కొ నసాగుతాయని తెలిపారు.

టీజీఎస్ఆర్టీసీ ప్రతినిధులు కూడా ఈ సంయుక్త కార్యక్రమా న్ని అభినందిస్తూ, భవిష్యత్తులో ప్రజలు మరింతగా భాగస్వామ్యం కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌టీపీసీ, టీజీఎస్ఆర్టీసీ అధికారులు, పారి శుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామాలలో జోరందుకున్న ప్రైవేటు పాఠశాలల ప్రచారం

- అడ్మిషన్ల కోసం పోటాపోటీ ప్రచారం...
- ప్రభుత్వ పాఠశాలలపై కూడా పెరుగుతున్న ఆసక్తి
- నాణ్యమైన విద్య కోసం తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పు

**గోవిందరావుపేట, మే 28 (డి డి 9 వార్త):**
విద్యా సంవత్సరం ప్రారంభం సమీపిస్తున్న వేళ గ్రామీణ ప్రాంతా ల్లో ప్రైవేటు పాఠశాలల ప్రచారం జోరుగా సాగుతోంది. అడ్మిషన్ల కోసం ప్రైవేటు స్కూల్ యాజ మాన్యాలు ప్రత్యేక బృందాలతో గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నాయి.కరప త్రాలు, ఫ్లెక్సీలతో విద్యార్థులను ఆక ర్షించే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

“ఇంగ్లీష్ మీడియం” “డిజిటల్ క్లాసులు”“ నవోదయ కోచింగ్”, “స్పోకెన్ ఇంగ్లీష్”“100 శాతం ఫలితాలు” వంటి ఆకర్షణీయ నినాదాలతో ప్రైవేటు పాఠశాల లు ప్రచారం చేస్తుండగా, బస్సు సౌకర్యం, ఫీజుల్లో రాయితీలు వంటి ఆఫర్లను కూడా ప్రకటిస్తు న్నాయి.

**ప్రభుత్వ పాఠశాలల వైపు కూడా తల్లిదండ్రుల ఆసక్తి**

అయితే ఈసారి గ్రామీణ ప్రాం తాల్లో ప్రభుత్వ పాఠశాలల వైపు కూడా తల్లిదండ్రుల ఆసక్తి గణనీ యంగా పెరుగుతున్నట్లు కనిపి స్తోంది. గతంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మె రుగుపడటం, ఇంగ్లీష్ మీడియం బోధన అందుబాటులోకి రావడం, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, విద్యా కిట్లు వంటి సౌకర్యాలు కల్పించ డం వల్ల చాలా మంది తల్లి దండ్రులు ప్రభుత్వ పాఠశా లలను ఆశ్రయిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులు, విశాలమైన ఆట స్థలాలు, పరిశుభ్రమైన వాతావరణం, ఉచిత విద్య అందుబాటులో ఉండటం కూడా గ్రామీణ కుటుంబా లకు ఆకర్షణగా మారింది. ముఖ్యంగా ఆర్థికంగా వెను కబడిన కుటుంబాలకు ప్రభుత్వ పా ఠశాలలు ఎంతో ఉపశమనంగా నిలుస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలల కు ఏమాత్రం తీసిపోని విధంగా విద్యా ఫలితాలు సాధిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నాయి.

ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల నమోదు పెంచేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్ర మాలు మరోవైపు ప్రభుత్వ ఉపా ధ్యాయులు కూడా విద్యార్థుల నమోదు పెంచేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ని ర్వహిస్తున్నారు. “మన ఊరు - మన బడి”, “ప్రభుత్వ పాఠశాల - పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట” వంటి కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రుల్లో నమ్మకం పెంచే ప్రయత్నం చేస్తున్నారు. కొందరు ఉపాధ్యాయులు స్వయంగా వి ద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠ శాలలలో అందుతున్న సౌకర్యాల గురించి వివరించడం విశేషం. ఇక తల్లిదండ్రులు మాత్రం పిల్లలకు నా ణ్యమైన విద్యతో పాటు మంచి భవి ష్యత్తు కలగాలని ఆశిస్తూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటున్నారు. అధిక ఫీజులతో ప్రైవేటు విద్య భారంగా మారుతున్న నేపథ్యంలో, తక్కువ ఖర్చుతో మెరుగైన విద్య అందిస్తు న్న ప్రభుత్వ పాఠశాలలపై మళ్లీ విశ్వాసం పెరుగుతోందని విద్యా వేత్తలు అభిప్రాయపడుతున్నారు.

గ్రామాల్లో ప్రస్తుతం ఎటు చూసినా అడ్మిషన్ల హడావిడి కని పిస్తుండగా, విద్యార్థుల కోసం ప్ర భుత్వ-ప్రైవేటు పాఠశాలల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నెలకొనడం విద్యా రంగానికి శుభపరిణామం గా భావిస్తున్నారు.





## కేరళ మాజీ సీఎం ఇంట్లో ఈడీ దాడులకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

**భద్రాచలం, మే 28 , డిడి9 వార్త**

కేరళ మాజీ సీఎం పినయర్ విజయ్ ఇంట్లో ఎన్ఫోర్స్మెంటు డైరెక్టరేట్ ఆధ్వర్యంలో దాడులు చేయడాన్ని నిరసిస్తూ భద్రాచలం లో గురువారం సీపీఎం ఆధ్వర్యం లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్ష తన జరిగిన సభలో ఎంబీ నర్సా రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే నీతి నిజాయితీకి ప్రతిరూపంగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి విజయ్ పై ఈడి దాడులు సిగ్గుచేటని అన్నారు. కేంద్రంలో ఉన్న ఇండియా కూటమి కేరళ ఉన్న కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ రెండు ఒకటై సిపిఎం నాయకులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. కేరళ చరిత్రలోనే గతంలో ఎన్నడు లేని విధంగా రెండుసార్లు ముఖ్యమంత్రిగా పరిపాలించిన ఘనత పినరై విజయ దక్కుతుందని అన్నారు. సిపిఐఎం నాయకత్వంలో పది సంవత్సరాలు కేరళని పరిపాలించిన విజయ్ దేశంలోనే పేదరికం లేని రాష్ట్రంగా కేరళని తీర్చిదిద్దారని అన్నారు.

పినరై విజయ్ పై ఈడి దాడులు జరుగుతున్న సమయంలో ఎటువంటి పిలుపులు లేకుండానే వేలాదిమంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి కేంద్ర దర్యాప్తు సంస్థలపై నిరసనకు దిగారని అన్నారు. భవిష్యత్తులో కాక్రోజ్ జనతా పార్టీ వంటి యువజన ఉద్యమాలతో బిజెపికి గడ్డు కాలం తప్పదని నర్సారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి ఉస్తేల జ్యోతి కుంజ శ్రీను ధనకొండ రాఘవయ్య కొరడా శ్రీనివాస్ చాట్ల శ్రీను భూపేందర్ కనక శ్రీ 20వ వార్డు మెంబర్ ఇరప అనసూర్య ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్ శాఖ కార్యదర్శి డి రామకృష్ణ కాక రమణ సౌభాగ్యం పాల్గొన్నారు



## ఎన్ టి ఆర్, జయంతి సందర్భంగా విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే.

**డిడి9వార్త / పెద్దపల్లి మే 29:**

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామా రావు జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని అయ్యప్ప ఆలయ ఆవరణలో ఉన్న వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు చేసిన పలు అభివృద్ధి పనులను పేదల మనిషిగా అయన చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# అన్నదాతల సేవలో పోలీసు బాసులు

- **ములుగు, భూపాలపల్లి జిల్లాలలో పోలీసుల సేవలు**
- **రైతన్నలకు భరోసానిస్తున్న పోలీసు యంత్రాంగం**
- **వరి ధాన్యం తరలింపులో పోలీసులదే కీలక పాత్ర**
- **ఒక్క ఫోన్ కాల్ తో స్పందిస్తున్న పోలీసులు**
- **పోలీసులు, సివిల్ సప్లై, వ్యవసాయ శాఖల సమన్వయం**

**ములుగు, డీ డీ 9 వార్త :**

తెలంగాణ రాష్ట్రం ములుగు, భూపాలపల్లి జిల్లాలలో పోలీసులు అన్నదాతల సేవలో తరిస్తున్నారు. అన్నదాతలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలీసు బాసులే రంగంలో దిగి వారికి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. రెండు జిల్లాలలో రైతులు సాగుచేసిన పంటలను విక్రయించుకునేందుకు నానాతిప్పలు పడుతున్న నేపథ్యంలో.., ములుగు భూపాలపల్లి జిల్లాల పోలీసులు వారికి అండగా నిలబడ్డారు. రబీ సీజన్లో రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించి ఆరబెట్టుకొని విక్రయించేందుకు సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలో ములుగు జిల్లాలో లారీల కొరత కారణంగా సిఎంఆర్ ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుంది. అకాల వర్షాలు వచ్చి వరి ధాన్యం తడిసి రైతులు నష్టపోయే పరిస్థితి ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఎస్పీ సుధీర్ కికాన్ జిల్లా పోలీసులను రైతుల ధాన్యం తరలింపులో అండగా నిలవాలని ఆదేశించారు. ఈ క్రమంలో ములుగు జిల్లాలో డిఎస్పిలు కిషోర్ కుమార్, రవీందర్ల పర్యవేక్షణలో ఆయా సర్కిల్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు రైతులకు ఆసరాగా నిలిచారు. లారీల కొరత తీర్చేందుకుగాను పోలీసులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. గోదావరి ఇసుకను తరలించే లారీలను ధాన్యం తరలింపుకు మళ్ళించడంతో కొనుగోలు కేంద్రాల వద్ద పేరుకుపోయిన వరి ధాన్యము రైస్ మిల్లులకు తరలిపోతున్నాయి. ములుగు జిల్లాలో జాకారం వద్ద ములుగు ఎస్సై చంద్రశేఖర్ రైతుల పక్షాన దాన్యం తరలింపులో మండుటెండలో చర్యలు చేపట్టడం డిడి 9 వార్త దృష్టిలో పడింది. అలాగే భూపాలపల్లి జిల్లాలో గణపురం జానకిరామ్ రైస్ మిల్లుతో పాటు జిల్లాలోని మిగతా రైస్ మిల్లుల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నారు. గణపురం మండల కేంద్రం లోని బుర్రకాయల గూడెం సమీపంలో వారు తీసుకుంటున్న చర్యలు డి డి 9 వార్త దృష్టికి రావడంతో పత్రికా ముఖంగా అభినందించడం జరిగింది. గత మూడు రోజులుగా రోని కార్తీ కారణంగా కారు మబ్బులు కమ్ముకుంటుండడం రాష్ట్రంలో కొన్ని చోట్ల వర్షాలు కురుస్తుండడంతో రైతులు తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని డిఎస్పి సంపత్ రావు ఆధ్వర్యంలో ఘనపురం సిఐ ఎస్ఐలు తమ పరిధిలో ఉన్న రైస్ మిల్లులను సందర్శించి రైతులు మిల్లర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటూ ధాన్యం దిగుమతులు త్వరితగతిన అయ్యేలా చూస్తున్నారు. అయితే భూపాలపల్లి జయశంకర్ జిల్లాలో లారీల కొరత లేకపోవడం కొంతవరకు రైతులకు ఇబ్బందులు కలగడం లేదు. ఈ క్రమంలో మిల్లులకు చేర్చే ధాన్యం బస్తాలను ఎగుమతి దిగుమతి చేసేందుకు హమాలీల కొరత ఉండడము ఇబ్బందికరంగా మారింది. ఇదిలా ఉంటే ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని రామంజపూర్ గ్రామంలో ఓ కొనుగోలు కేంద్రంలో ఏర్పడ్డ వివాదాన్ని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు పరిష్కరించడం అక్కడి రైతులకు ఉపశమనం కలిగింది. ఏది ఏమైనప్పటికీ అన్నదాతల పక్షాన పోలీసు బాసులు నిలబడి దాన్యం తరలింపులో చేయూత నందించడం రైతాంగ వ్యవస్థలో ఇదే మొదటిసారిగా చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ శాంతి భద్రతల పరిరక్షణకు పని చేసే రక్షకభటులు రైతుల పక్షాన నిలబడడం అభినందనీయం. పోలీసులు చేపడుతున్న ఇలాంటి మంచి చర్యలను , సిబ్బంది అభినందించడం జరుగుతుంది. రానున్న రోజుల్లో పోలీసులు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపడుతూ రైతు సేవలో తరించాలని ఆకాంక్షిస్తుంది.





# పలు కార్యక్రమాలు లో పాల్గొన్నా జిల్లా భారస నాయకులు సోయం వీరభద్రం...

- **ఆదివాసీ సంస్కృతి మరియు సంప్రదాయాలు తో నిర్వాహించె పండగ భూమి పండగ..**
- **ప్రకృతినీ దైవం గా కోలిచే ఆదివాసులు మొదటి పండగ భూమి పండగ కి హాజరు మహిళలుతో కలిసి ఆప్యాయంగా పలకరించిన సోయం వీరభద్రం..**
- **దశదినకర్మల హాజరు అయ్యి భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ,మనోధైర్యం నింపిన సోయం వీరభద్రం...**

**అశ్వరావుపేట మే 28 (డిడి 9 వార్త)**

అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి (మండలం) రాజీవ్ నగర్ కాలనీ ,పుట్టతోగు గ్రామాలకు చెంధిన మహిళలు గ్రామస్థులు భూమి పండగ నిర్వాహిస్తుడంగ మార్గ మధ్యలో ఆగి మహిళలను ఆప్యాయంగా పలకరించి హాజరు అయ్యిన జిల్లా భారస నాయకులు సోయం వీరభద్రం .ఈ సంధర్భంగ సోయం వీరభద్రం మట్లాడుతు ప్రకృతి నీ దైవం గా కొలుస్తు ఆదివాసి సంస్కృతి మరియు సంప్రదాయాలు తో నిర్వాహించె మొదటి ఆదివాసీ పండుగ భూమి పండగ అని .అటువంటి ఆదివాసి పండగ కార్యక్రమం కి హాజరు కావడం సంతోషం గా ఉన్నాది అని సోయం వీరభద్రం అన్నారు పోలవరం (జిల్లా) యటపాక (మండలం) పాండురంగపురం (గ్రామం )లో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కుంజా రమదేవి గారి సోధరుడు కుంజా వెంకటపతిరాజు (సిద్ధు ) దశాదినకర్మల హాజరు అయ్యి చిత్రపటానికీ పుష్పాంజలి ఘటించి నివాలులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం నింపిన బి.ఆర్. ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం

ఈ కార్యక్రమం లో కీసరి మల్లికార్జునరావు,ఎలికే శ్రీను, సోయం వెంకన్నబాబు,ఆదివాసి మహిళ శక్తి నాయకురాలు కొండ్రు సుధారాణి తధితరులు పాల్గొన్నారు





# పుష్కరాల నాటికి రామాలయ అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

- **రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**భద్రాచలం, మే 28 డిడి9 వార్త**

వచ్చే ఏడాది జూలైలో జరిగే గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలంలో రామాలయ అభివృద్ధి పనులు పూర్తవుతాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని ఆమె దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అంతరాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు లక్ష్మీతాయారు అమ్మవారిని, దాసాంజనేయస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సీతక్కకు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు దేవస్థానం తరపున వేద ఆశీర్వచనం అందజేయడంతో పాటు శాలువ, తీర్ద ప్రసాదాలను అందించారు. అనంతరం విలేకర్లతో సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చసి జాతర విజయవంతంగా నిర్వహించామన్నారు. అలాగే ప్రస్తుతం వేములవాడ, భద్రాచలం, బాసర ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల నాటికి ఆలయాల అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆమె వెంట భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, అరికెల తిరుపతి ఉన్నారు.

# అర్హులైన వ్యవసాయ కూలీలందరికీ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి

- **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి**

**భద్రాచలం, మే 28 డిడి9 వార్త**

ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హులైన వ్యవసాయ కార్మికులందరికీ అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ మహాసభ మడకం పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణం శివారు కాలనీల నుండి వందలాదిమంది పేదలు చుట్టుపక్క గ్రామాల్లో




వ్యవసాయ పనులకు వెళ్లి ఉపాధి పొందుతున్నారని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో వందలాది మందికి ఉపాధికార్డులు ఉన్నప్పటికీ ప్రభుత్వం పనులు చూపించడం లేదని అన్నారు. అర్హులైన వారందరికీ ఉపాధి పనులు చూపించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ పనులు చేసే వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా పథకం కింద ప్రభుత్వ హామీ మేరకు సంవత్సరానికి 12,000/లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు ఎం.బి.నర్సారెడ్డి మాట్లాడుతూ వి.బి. జి. రామ్ జి ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని, కార్మికులు కర్షకులు ఐక్యతతో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని 15 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, వార్డు మెంబర్ ఇరప అనసూయ,ఐద్వా సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి, గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్ , ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్, సిఐటియు నాయకులు చాట్ల శ్రీనివాస్ రాఘవయ్య రామకృష్ణ పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కదలాలి

- **ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపు**
- **మైలార్‌దేవ్‌పల్లిలో డివిజన్ స్థాయి నాయకులు,మహిళా ప్రతినిధులతో ముఖ్య సమావేశం**
- **కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు, ఉన్నత స్థానాలు ఉంటాయని హామీ**

**రాజేంద్రనగర్,మే 28 డిడి 9 వార్త**

రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మైలార్‌దేవ్‌పల్లిలోని తన నివాసంలో కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లతో ఆయన కీలక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో, కష్టపడి పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై ఆయన ప్రత్యేక దిశానిర్దేశం చేశారు.

**బూత్ కమిటీల ఏర్పాటుతో పార్టీ బలోపేతం**

ప్రతి బూత్ లెవెల్ మెంబర్లను గుర్తించి,తక్షణమే బలమైన బూత్ కమిటీలను వేయాలి. రాబోయే ఎన్నికల్లో పార్టీ నిలబెట్టే అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా శ్రమించాలన్నారు.

**కార్యకర్తలకు అండగా ఉంటాం**

పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. "రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ఖచ్చితంగా తగిన గుర్తింపు ఉంటుంది.భవిష్యత్తులో వారికి మంచి స్థానాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.పార్టీ బలోపేతానికి కార్యకర్తలే పునాది అని,వారి శ్రమ వృధా పోదని స్పష్టం చేశారు.ఈ ముఖ్యమైన సమావేశంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రెసిడెంట్ ధనుంజయ,ముఖ్య నాయకులు సరికొండ వెంకటేష్,పార్టీ సీనియర్ నాయకులు,ఇతర ముఖ్య ప్రతినిధులు,మహిళా నాయకురాళ్లు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





# తహసీల్దార్లు నిరుద్యోగ యువత భవిత సెల్‌ను సంప్రదించేలా చర్యలు చేపట్టాలి

- **భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్**



**భద్రాచలం, మే 28 డిడి9 వార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఐటీడీఏ ఆధ్వర్యంలోని వైటీసీలో వృత్తి నైపుణ్యాల శిక్షణ అందిస్తున్నందున సంబంధిత తాసిల్దారులు మీ పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులను గుర్తించి ఐటీడీఏ కార్యాలయంలోని భవితా సెల్లుకు సంప్రదించేలా తగు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇల్లందు , ఖమ్మం, భద్రాచలం వై టి సి లలో, అశ్వరావుపేట లోని గిరిజన భవనములో నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు 15 రకాల కోర్సులలో వృత్తి నైపుణ్యాలలోదాదాపు మూడు నెలల పాటు ఉచిత భోజనం వసతితో శిక్షణ అందించి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. సంబంధిత, తహసిల్దార్లు మీ మండలం పరిధిలోని గ్రామాలలో ఉన్న గిరిజన యువతి యువకులను గుర్తించి భద్రాచలం ఐటీడీఏ లోని భవితా సెల్లు ఫోన్ నెంబర్ 6302608905, 906388994 సంప్రదించే విధంగా సహకరించాలని ఆయన కోరారు.



# బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు

**గోవిందరావుపేట, మే28 (డి డి 9వార్త)**

బాధిత కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ నాయకులు నిలిచారు. వివరాల్లోకి వెళితే కర్లపల్లి గ్రామానికి చెందిన రసపుత్ రాజు, ఆయన కుమారుడు పవన్ మృతితో తీవ్ర విషాదంలో మునిగిపోయిన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరామర్శించారు. కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు జిల్లా నాయకులు తాటి కృష్ణ, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు లకవత్ నర్సింహ కలిసి బాధిత కుటుంబాన్ని సందర్శించి ధైర్యం చెప్పారు.

కుటుంబ పెద్దను కోల్పోయి అనాథగా మారిన ఆ నిరుపేద కుటుంబ పరిస్థితిని చూసి నాయకులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఆ కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా, ముఖ్యంగా పిల్లల చదువుల విషయంలో తాము పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పరంగా అందాల్సిన నష్టపరిహారం, ఇతర సహాయాలు త్వరగా అందేలా కృషి చేస్తామని తెలిపారు.

అదేవిధంగా కర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈక అంజిబాబు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో, వారికి కూడా కాకులమర్రి లక్ష్మణ్ బాబు తరపున రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గోవిందరావుపేట మండల మాజీ అధ్యక్షుడు లక్కావత్ నరసింహ నాయక్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మోహన్ రాథోడ్, మాజీ ఎంపీటీసీ లకావత్ చందులాల్, బాలాజీ నగర్ సర్పంచ్ మాలోత్ గాంధీ, చిట్టిమల్ల సమ్మయ్య, యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వెలిశాల స్వరూప, దర్శనాల సంజీవ్, మువ్వా భాను ప్రకాష్, జన్ను రాంబాబు, వెంకన్న తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలకు రైతులు మిల్లర్లు రుణపడి ఉంటారు

- జానకిరామ్ ఆగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్యం



**ములుగు, డి డి 9 వార్త :**
భూపాలపల్లి ములుగు జిల్లాల పోలీసులు రైతుల పక్షాన నిలబడి ధాన్యం తరలింపులో చేస్తున్న సేవలు అభినందనీయమని గణపురం మండల కేంద్రానికి చెందిన జానకిరామ్ ఆగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్యం పేర్కొంది. రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలింపు, ఎగుమతి దిగుమతుల లో ఎంతో కష్టంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, గణపురం సిఐ ఎస్ఐలు కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులను సందర్శిస్తూ ధాన్యం త్వరితగతిన దిగుమతులు అయ్యేలా సహకారం అందించడం మరువలేనిదని యాజమాన్యం పేర్కొంది. రైతులకు, మిల్లర్లకు సేవలందిస్తున్న పోలీసు యంత్రాంగానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ముందడుగు అంగన్‌వాడీ యూనియన్ ఆవిర్భావం

- టీచర్లు, హెల్పర్ల సంక్షేమమే లక్ష్యం
- రామగుండం ప్రాజెక్ట్‌లో నూతన సంఘం ఏర్పాటు



**పెద్దపల్లి బ్యూరో, మే 28 (డిడి9 వార్త):**
రామగుండం ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలందిస్తున్న టీచర్లు, హెల్పర్ల సంక్షేమం కోసం "ముందడుగు" అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ వెల్ఫేర్ యూనియన్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం నిర్వహించిన ముఖ్య బాధ్యుల సమావేశంలో ఈ యూనియన్‌ను అధికారికంగా ఆవిర్భవింపజేశారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, సంక్షేమ అంశాల కోసం ఐక్యంగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, ముఖ్య సలహాదారుగా మహంకాళి స్వామిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కన్వీనర్లుగా రాకం శారద, సింగంశెట్టి రజిత, కొట్టూరి నర్మద, అలుగువెల్లి శైలజ, కరివేదొర్ సబిత, తాడూరి మహేశ్వరి, చీపెల్లి అంజనా దేవి, దబ్బేట విజయలను ఎంపిక చేశారు.

కోకన్వీనర్లుగా గుండు అనిత, పూసాల పద్మ, గడ్డం వాణిలను ఎన్నుకున్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యూనియన్ సమిష్టిగా కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రపంచ తెలుగు మహాసభల సమన్వయకర్తగా సురేష్ బాబు



**భద్రాచలం , మే 28 , డిడి9 వార్త**
భద్రాచలం శ్రీశ్రీ కళావేదిక అధ్వర్యంలో జూన్ 6 ,7 తేదీలలో రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ లో నిర్వహించే 7 వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల సమన్వయకర్తగా భద్రాచలం పట్టణానికి చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ,ప్రముఖ కవి సురేష్ బాబు తోటమల్ల నియమితులయ్యారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికను సురేష్‌కు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా .కత్తిమండ ప్రతాప్, జాతీయ ఆధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రణాళికాధికారి డా .బి .పార్థసారధిలు నియామక పత్రం పంపించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ సమన్వయకర్తగా నియమించటం పట్ల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ మహాసభల విజయవంతానికి కృషి చేస్తానని తెలిపారు.

# బక్రీద్ సందర్భంగా ఆటో కార్మికులకు నిత్యవసర సరుకుల పంపిణీ

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల హరీష్ రెడ్డి ఆదేశాల మేరకు సామాజిక సేవ కార్యక్రమం.



**డిడి9వార్త / రామగుండం మే 29:**
గోదావరిఖని: గోదావరిఖని పట్టణ చౌరస్తా అడ్డా2 ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో 40 మంది ముస్లిం ఆటో డ్రైవర్లకు బక్రీద్ సందర్భంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ సీనియర్ నాయకుడు జాహెద్ పాషా వెల్లడించారు. అనంతరం ఆటో యూనియన్ అడ్డా2 అధ్యక్షులు అన్ను భాయ్ కుమారుని ఉన్నత చదువుల కోసం వీ హెచ్ ఆర్ ఫౌండేషన్ తరపున పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు జాహెద్ పాషా మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కేసీఆర్ ధ్యేయమని... ఆ ఉద్దేశంతోనే ఏ పండుగ వచ్చినా కూడా సంబంధిత సామాజిక వర్గానికి చేయూత అందించడమే వీ హెచ్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే పండుగపూట ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపేందుకే నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాలలో సంతోషాన్ని చూసేందుకే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పండుగ పూట నిత్యవసరకులు అందించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి ఆటో కార్మిక సేవా సమితి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సేవా సమితి అధ్యక్షుడు కదార్ల శ్రీధర్, పొలాడి శ్రీనివాసరావు బూరుగు వంశీకృష్ణ, నారమళ్ళ రమేష్, జక్కుల ప్రేమ్ కుమార్, కొండ సురేష్, నూతి రాజ్ కుమార్, అస్లాం, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్కని మర్యాదపూర్వకంగా కలిసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

- నియోజకవర్గంలోని ప్రజల సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే పాయం.
- సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క.

**మణుగూరు.మే 28 (డి డి 9వార్త)**
రాష్ట్ర అభివృద్ధి, నియోజకవర్గ ప్రజా సమస్యలు మరియు సంక్షేమ కార్యక్రమాల అమలుపై మంత్రి సీతక్కతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐటీసీ ప్రతినిధులు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 103 వ నందమూరి తారక రామారావు గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే

**అశ్వరావుపేట:మే28 (డిడి 9 వార్త)**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి 103వ జయంతి సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత రాజకీయాల్లోనే కాకుండా సినీరంగంలో కూడా విశిష్టసేవలు అందించారని కొనియాడారు పేదప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు

తెలుగువారి గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదినారాయణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి అండగా పోరిక కిరణ్ కుమార్

- రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకుడు



**గోవిందరావుపేట, మే 28 (డి డి 9 వార్త)**
మండల కేంద్రంలో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికులను కలిచివేసింది. మండల కేంద్రానికి చెందిన కొర్ర అప్పారావు (62) వడదెబ్బకు గురై మృతిచెందారు. కుటుంబ పోషణకే ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబానికి ఆయన మృతి మరింత విషాదాన్ని మిగిల్చింది. ప్రస్తుతం కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకుడు పోరిక కిరణ్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ తనవంతు సహాయంగా రూ.5,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు.

**ఈ సందర్భంగా పోరిక కిరణ్ కుమార్ మాట్లాడుతూ...**
వడదెబ్బ మరణాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని కోరారు. మండుతున్న ఎండల సమయంలో ప్రజలు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొల్లం శివ, కంపాటి వెంకట కృష్ణ, మహ్మద్ బాబర్, మునిగల వెంకన్న, గూడవల్లి సంపత్, బి.ఎస్.పి ములుగు జిల్లా నాయకుడు దొంక చిన్ని, స్థానికులు ఐలయ్య, మిరియాల కృష్ణ, చెన్న ఏడుకొండలు (చింటూ), అరుణ, స్వరూప, రాజేశ్వరి, దల్లీ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల ఇలవేల్పుల పండుగలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

- **ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్న పాయం.**



**మణుగూరు.మే 28 (డి డి 9వార్త)**

బాపనమ్మ చంద్రపాల (బాలరాజు) ఆదివాసుల ఇలవేల్పుల పండుగ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతి మరియు పూర్వీకుల ఆచారాలను కాపాడుకోవడం ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, మహిళలు సంప్రదాయ నృత్యాలు మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజలతో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివాసీ సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, బాబు, తుక్కాని మధుసూదన్ రెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వేములపల్లి నరేష్, సర్పంచ్ లు కోండ్రు అంజమ్మ, ఏనిక ఉషారాణి, మచ్చా నరసింహా రావు, ఉప సర్పంచ్, ఎడమ సురేష్, ఏనిక రవి, ఆవుల రవి, చుంచు ఏకాంబరం, సోడే వెంకటేశ్వర్లు, వేముల విజయ్, నూకల సంపత్ కుమార్, మడకం సారయ్య, తాటి రాంబాబు, కాపా సుభద్ర, గొంది రామారావు, కోండ్రు రామచంద్రయ్య, బెజ్జంకి వెంకటాచారి, బట్టి వెంకన్న, ముమ్మడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చల్వాయి గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- **మంత్రి సీతక్క ఆదేశాల మేరకు రూ.5 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం**
- **జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడకుల అశోక్**



**గోవిందరావుపేట, మే 28 (డిడి 9 వార్త)**

రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో చేపడుతున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడకుల అశోక్ గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మంత్రి సీతక్క సహకారంతో ములుగు జిల్లాలో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాష్, గ్రామ సర్పంచ్ మేకల రాధా సుదర్శన్, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి, అనిల్ కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి చిక్కుల వెంకటేష్, వార్డు సభ్యులు మహేష్, నాయకులు విజయ్ యాదవ్, యూత్ నాయకులు ప్రభు, గూడెపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగి కాలం వీరభద్రంకి పూర్వ విద్యార్థులు ఘన నివాళులు

**మధిర,మే 28,(డీడీ9 వార్త) :**



ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయుడు కాలం వీరభద్రం మృతదేహానికి గురువారం మొండితోక సుధాకర్,మిత్రులు రిటైర్డ్ టీచర్ సంక్రాంతి శ్రీనివాస్,జూనియర్ లెక్చరర్ ఆరోగ్య వరప్రసాద్,ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి హరి,చేరుపల్లి శ్రీదర్ లు నివాళులు అర్పించారు. ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి,సమాజ నిర్దేశకులుగా మార్చిన ఘనత గురువు వీరభద్రం అని అన్నారు.వారు పదవీ విరమణ పొందిన తర్వాత కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అలాంటి సేవా తత్పరుషుడు మా గురువుకి శిష్యుని అవడం తన అదృష్టంగా భావిస్తున్నామని సుధాకర్ తెలిపారు.ఈ సంధర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు .ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**గోవిందరావుపేట, మే 28( డి డి 9 వార్త)**

గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో నిర్వహించిన మహిళా సాధికారత సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు రుణాల ద్వారా బస్సులు, పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు అందించడంతో పాటు, ప్రమాదవశాత్తు మరణించిన సభ్యుల కుటుంబాలకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.

అలాగే మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ప్రతి మహిళ పొదుపు సంఘాల్లో చేరి ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాలకు ప్రత్యేక మహిళా భవనాల నిర్మాణం కూడా చేపడుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జాతో పాటు వివిధ మండలాల మహిళా నాయకులు, మహిళా అధ్యక్షురాళ్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.





# స్వామి వివేక్ పటేల్ ను పరామర్శించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ

## అధ్యక్షుడు,రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య

**డిడి9వార్త / పెద్దపల్లి మే 29:**

పెద్దపల్లి :రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడిన

జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్పటేల్ ను మర్యాదపూర్వకంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. స్వామి వివేక్ పటేల్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపి,ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే నాయకులు ఆరోగ్యంగా ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ బీసీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఆకుల స్వామి వివేక్ పటేల్ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీసీ సంఘ నాయకులు, అభిమానులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# జనగామ జిల్లా సర్పంచుల సంఘం

## కన్వీనర్‌గా గోపగోని శ్రీధర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

**జనగామ మే 28(డిడి 9 వార్త ) బ్యూరో**

తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం రాష్ట్ర సర్వసభ సమావేశం తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సర్పంచుల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శుల ఎన్నికల ప్రక్రియ చేపట్టగా, జనగామ జిల్లా నుండి నర్మెట గ్రామ సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్‌ను జనగామ జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్‌గా రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్య నారాయణ రెడ్డి ఏకగ్రీవంగా నియమించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల విశ్వాసంతో ఎన్నికైన సర్పంచులందరూ చైతన్యవంతులై గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీల బలోపేతం ద్వారా గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన జిల్లా కన్వీనర్ గోపగోని శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సర్పంచులందరూ పార్టీలకు అతీతంగా సమన్వయంతో పనిచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామాలకు రావలసిన నిధులు, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జనగామ జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకూ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తాం

- వర్షా లకు తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు.
- రవాణా వాహనాలను ధాన్యం కొనుగోలుకు వినియోగించాలి.
- డిఫాల్ట్ రైస్ మిల్లులు బకాయిలు చెల్లిస్తే ధాన్యం కేటాయింపు.
- మే నెలాఖరులోగా యాసంగి కొనుగోళ్లు పూర్తి చేయాలి.





**డిడి9వార్త / పెద్దపల్లి మే 29:**
ధాన్యం కొనుగోళ్ల పైసంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు... పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పెద్దపల్లి ఐడిఓసీలో నిర్వహించిన యాసంగి ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మరియు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, మరియు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు గార్లతో లతో కలిసి పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ముందుగా పెద్దపల్లి మండలం పెద్దకల్వల వద్ద కొనుగోలు కేంద్రాన్ని మంత్రులతో కలిసి సందర్శించి రైతులతో మాట్లాడటం జరిగింది..ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత ప్రభుత్వంతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 8 లక్షల మంది రైతులకు రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. 15 నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు.వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు చేసి బాయిలర్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు. మిల్లర్లకు ఏవైనా నష్టాలు వచ్చినా ప్రభుత్వం భరిస్తుందని, రైతులకు మాత్రం నష్టం జరగనివ్వమన్నారు. రైతుల చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లులు బకాయిలు, వడ్డీలు చెల్లిస్తే తిరిగి ధాన్యం కేటాయింపులు ఇస్తామని తెలిపారు. రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు ఇతర గూడ్స్ రవాణా నిలిపివేసి వాహనాలను పూర్తిగా ధాన్యం రవాణాకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండగా,ఎఫ్‌సీఐ కేవలం 51 లక్షల మెట్రిక్ టన్నులకే పరిమితమైందన్నారు. ఎఫ్‌సీఐ కేటాయింపులకు మించి అదనంగా 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. డిసెంబర్ 2023 తర్వాత కనీస మద్దతు ధర విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తూ రైతులకు ఇప్పటివరకు అదనంగా రూ.16,479 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం వర్షాల కారణంగా కేవలం 9 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే తడిసిందని, ఆ ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.**

ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. అవసరమైతే అదనపు గోదాములు అద్దెకు తీసుకుంటామని చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు సార్లు ధాన్యం కొనుగోళ్లు జరిగినప్పటికీ ఎక్కడా ఒక్క కిలో ధాన్యానికి కూడా తరుగు పేరుతో కోత విధించలేదన్నారు. జిల్లాలో ఎక్కడైనా రైతుల నుంచి ఒక్క కేజీ ధాన్యం తరుగు తీసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మిల్లర్ల చేత రైతులకు పరిహారం ఇప్పిస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...* ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున ధాన్యం పెద్దపల్లికి వస్తోందని, అందుకు అనుగుణంగా రైస్ కేటాయింపులు పెంచాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టే మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అలాగే వర్షానికి తడిచిన, రంగు మారిన ధాన్యన్ని కొనుగోలు చేపిస్తామని అన్నారు రైతుల పక్షాన ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని తెలిపారు.బీజేపీ రైతు గోస అని రైతుల కలల్లో తిరగడం సిగ్గుచెట్టు అని అన్నారు. వడ్లు, మక్కలు కొనుగోలు చేసేదే కేంద్ర ప్రభుత్వం, కానీ మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్రల్లో బీజేపీ డబల్ ఇంజన్ ప్రభుత్వం ఉండగా అక్కడి రైతులు తెలంగాణకి వచ్చి మక్కలు అమ్ముకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రతి పక్షాలు చేస్తున్న విమర్శలు సరికాదని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి గంగయ్య, సురేష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని కాలిందిని, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**జనగామ మే 28 (డిడి 9వార్త ) బ్యూరో**



రఘునాథపల్లి మండలం కుసుంబాయి తండ వద్ద కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు, తరలింపు ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో వడ్లు తడిసి నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, తడిసిన వడ్లను త్వరగా తరలించాలని డిమాండ్ చేశారు.

## జనగామలో అగ్నిప్రమాదం..

**జనగామ మే 28(డిడి 9 వార్త) బ్యూరో**

జనగామ పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో కోటిరత్న హాస్పిటల్ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో గురువారం భారీగా మంటలు చెలరేగాయి. గాలికి మంటలు వేగంగా వ్యాపించడంతో సమీప ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఫైర్ సిబ్బంది, పోలీసులు, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. జనవాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.



### పంట వ్యర్థాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు ...

# భారీగా చెలరేగిన మంటలు

- 172 మొక్కజొన్న బస్తాలను కాపాడిన గ్రామపంచాయతీ పాలకవర్గం
- ఇంకెంతకాలం రోడ్ల పక్కనే పంటలు?
- రైతుల ప్రాణాలతో చెలగాటం ఆపాలి
- అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ఆగ్రహం



**బోనకల్,మే 28,(డీడీ9 వార్త):**
బోనకల్ - వత్సవాయి ప్రధాన రహదారిలో గురువారం పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. రహదారి పక్కన ఉన్న పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకు నిప్పు పెట్టడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించి సమీపంలో నిల్వ ఉంచిన మొక్కజొన్న బస్తాల వరకు చేరుకున్నాయి. అక్కడ నిల్వ ఉంచిన సుమారు 172 మొక్కజొన్న బస్తాలు మంటలకు ఆహుతయ్యే పరిస్థితి నెలకొంది. సమయానికి మొక్కజొన్న పంట రైతు యార్లగడ్డ వెంకటేశ్వర్లు అక్కడ లేకపోవడంతో అతను భార్య వెంకటేశ్వర్లకు సమాచారం ఇవ్వగా వెంటనే బోనకల్ గ్రామ సర్పంచ్ జ్యోతి ఉప సర్పంచ్ బానోతు కొండకు మొక్కజొన్న పంట రైతు వెంకటేశ్వర్లు వెంటనే బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండకు పరిస్థితిని వివరించారు వెంటనే స్పందించిన బానోతు కొండ హుటాహుటిన గ్రామపంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేశారు. వెంటనే వాటర్ ట్యాంక్‌తో ఘటనా స్థలికి చేరుకుని సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో భారీ నష్టం తప్పి రైతు పంట సురక్షితంగా నిలిచింది. ఈ సందర్భంగా రైతు యార్లగడ్డ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, “కొద్ది నిమిషాలు ఆలస్యమైతే మా ఏడాది శ్రమ బూడిదయ్యేదని , వెంటనే స్పందించి పంటను కాపాడిన ఉప సర్పంచ్ బానోతు కొండతో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గానికి జీవితాంతం రుణపడి ఉంటాం అని భావోద్వేగంగా తెలిపారు. ఘటన అనంతరం ఉపసర్పంచ్ బానోతు కొండ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, రహదారుల పక్కన మరియు పొలాల వద్ద నిల్వ ఉంచిన మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉంచాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం అన్నారు. ఎండలు, అగ్నిప్రమాదాలు, అకాల వర్షాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉంది. ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి. రైతు పంట రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు. అలాగే రహదారుల పక్కన చెత్తకు నిప్పు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అజాగ్రత్త వల్ల రైతుల ఆస్తి నష్టం జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.

**అగ్నికి ఆహుతైన కూరగాయల దుకాణం 20 వేలు అస్తి నష్టం**

ఇవే మంటలు వ్యాపించి అక్కడే కూరగాయల దుకాణం ఏర్పాటు చేసుకున్న బోనకల్ గ్రామానికి చెందిన గంగుల సత్యం అనే వ్యాపారస్తుడి కూరగాయలు దుకాణం డబ్బా కొట్టు కూడా పూర్తిగా దగ్ధమైనట్లు సుమారుగా 20 వేలు ఆస్తి నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు.

మంటల వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం అందించాలని ఉప సర్పంచ్ కొండ అధికారులను కోరారు. గతంలోను శ్రీ గంధం చెట్లు కాలిపోయాయి బోనకల్ గ్రామానికి చెందిన తెల్లాకుల శ్రీనివాసరావు కి సంబంధించిన శ్రీ గంధం చెట్లు ఇలాగే మంటలు వ్యాపించి కాలిపోయాయని వారికి కూడా తీవ్రంగా ఆస్తి నష్టం జరిగినట్లు వారు తెలిపారు. ఈ ఘటనతో గ్రామ ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, రైతు పంట భద్రతపై అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్‌లో 'ఔట్‌సోర్సింగ్' ఉద్యోగి హవా?

- **కంప్యూటర్ ఆపరేటర్ కనుసన్నల్లోనే కీలక ఫైళ్లు నడుస్తున్నాయనే విమర్శలు**
- **భవన అనుమతులు,ఓసీల జారీలో అక్రమాలంటూ జోరుగా ప్రచారం?**



**రాజేంద్రనగర్, మే 28 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక సాధారణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వ్యవహారం ఇప్పుడు స్థానికంగానూ,మున్సిపల్ వర్గాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. కేవలం వేలల్లో జీతం తీసుకునే సదరు 'కంప్యూటర్ ఆపరేటర్',సర్కిల్ కార్యాలయంలోని కొందరు అధికారుల అండదండలతో చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కుర్చీ చిన్నదైనా,సదరు ఉద్యోగి తీసుకునే నిర్ణయాలు,నడిపే వ్యవహారాల ముందే అంతా సాగుతోందని కార్యాలయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

ఒకప్పుడు కేవలం డేటా ఎంట్రీ విధుల కోసమే ఆఫీసులో చేరిన సదరు తాత్కాలిక ఉద్యోగి,ప్రస్తుతం సర్కిల్ ఆఫీసులోని టౌన్ ప్లానింగ్ సెక్షన్ ను శాసించే స్థాయికి చేరారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఉన్నతాధికారులకు నమ్మకస్తుడిగా మారి,ఫైళ్ల కదలికల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలుస్తోంది. సర్కిల్ పరిధిలో భవన నిర్మాణాల అనుమతులు, ఇతర వ్యవహారాల్లో సదరు ఆపరేటర్ ప్రమేయం లేనిదే ఫైళ్లు ముందుకు కదలడం లేదని పలువురు బిల్డర్లు గుసగుసలాడుకుంటున్నారు.

**ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ల(ఓసీ) జారీలో భారీ లీలలు?**

గ్రామ పంచాయతీ, కార్పొరేషన్ నుండి జీహెచ్ఎంసీలో విలీనమైన కాలం నాటి కొన్ని కీలక రికార్డులు,ప్రక్రియలను సదరు ఉద్యోగి తన పరిధిలోకి తీసుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా భవన యజమానులకు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు(ఓసీ)జారీ చేసే విషయంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఒక్కో భవనానికి ఓసీ మంజూరు చేయడానికి లక్షలాది రూపాయల మేర బేరాలు సాగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**కార్యాలయ వర్గాల్లో గుసగుసలు**

సదరు ఆపరేటర్ పెద్దమొత్తంలో డీల్స్ కుదుర్చుకుంటూ, అధికారులకు ముట్టజెప్పేందుకు 8 శాతం కమిషన్ లు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అలాగే బిల్డర్లు, భవన యజమానుల నుండి వివిధ రూపాల్లో ముడుపులు గుంజుతున్నట్లు"కార్యాలయ సిబ్బందిలోనే అంతర్గత చర్చ సాగుతోంది.

**ఆస్తులపై విచారణ జరపాలని డిమాండ్**

సాధారణ తాత్కాలిక ఉద్యోగంలో చేరిన సదరు వ్యక్తి,అతి తక్కువ కాలంలోనే లగ్జరీ లైఫ్ అనుభవిస్తున్నారని, బినామీల పేరిట ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి.ఇంత జరుగుతున్నా పైస్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేంటో దర్యాప్తు సంస్థలకే తెలియాలని స్థానికులు మండిపడుతున్నారు.

రాజేంద్రనగర్ సర్కిల్‌లో కలకలం రేపుతున్న ఈ 'కంప్యూటర్ ఆపరేటర్' వ్యవహారంపై ఉన్నతాధికారులు,ఏసీబీ లేదా విజిలెన్స్ అధికారులు దృష్టిసారించాలని,సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, కార్యాలయ సిబ్బంది,బిల్డర్లు భవన యజమానులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతుల పక్షాన పోరాడుతున్న బీజేపీని విమర్శించే నైతిక హక్కు కడియం శ్రీహరికి లేదు : పెరుమాండ్ల వెంకటేశ్వర్లు

**జనగామ, మే 28 (డిడి 9 వార్త) బ్యూరో**



రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "రైతు గోస - బీజేపీ భరోసా" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుండటాన్ని జీర్ణించుకోలేక కడియం శ్రీహరి బీజేపీ నాయకులపై విమర్శలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. అధికారం కోసం పార్టీలు మారే నాయకులకు దేశం, ధర్మం, రైతుల కోసం కట్టుబాటుతో పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన వడ్లు, మక్కజొన్న గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లోనే నిలిచిపోయాయని, మండుటెండల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తాగునీరు, టెంట్లు, టెర్పాలిన్ కవర్లు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడిసిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

తాలు, తరుగు పేరుతో క్వింటాకు మూడు కిలోల వరకు కోతలు విధిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని వెంకటేశ్వర్లు విమర్శించారు. రైతులకు భరోసా కల్పించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంతో పాటు ఎంపీ కడియం కావ్య పార్లమెంట్ పరిధిలోని ఐకేపీ కేంద్రాల్లో పరిస్థితులను పరిశీలించకుండా రైతుల కష్టాలను విస్మరించారని ఆరోపించారు.

# రైతులు నష్ట పోకుండ ప్రభుత్వం ఆదుకోవాలి...!

- **లారీలురాక రైతులు ఇక్కట్లుః బస్తాలు కేంద్రాల్లొనె ఉండె,,**
- **అకాలవర్షా లకు బస్తాలు తడిసె,,చేతుల కష్టం,నేలపాలు**
- **కాటాపురం సర్పంచు దిడ్డిమొ హన్ రావు విజ్ఞప్తి**



**ఏటూరునాగారం క్రైం, డి డి 9 వార్త మే 28**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సర్పంచు దిడ్డి మోహన్ రావు పరశీలించెను

కాటాపురం గ్రామ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం పూర్తిగా తడిసి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ధాన్యం విక్రయించిన వెంటనే మిల్లులకు తరలించాల్సి ఉన్నప్పటికీ, లారీలు అందుబాటులో లేకపోవడం వల్ల కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం పేరుకుపోతోందని తెలిపారు. దీంతో వర్షాలకు ధాన్యం తడిసి నాణ్యత కోల్పోయే విధంగ ఏర్పడటంతో పాటు రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.

ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన సంఖ్యలో లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని అత్యవసరంగా మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలని కోరారు సర్పంచు మోహన్ రావు డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకొని వారికి అండగా నిలవాలని కోరారు.

రైతుల కష్టార్జిత పంటను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న ఆయన, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సంక్షేమం కోసం అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చర్లలో పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే...

**చర్ల, మే 28 (డిడి9 వార్త)**

చర్ల మండలంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ధన్వంతరి డెంటల్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్‌లో అందుబాటులో ఉండే వైద్య సేవలను పరిశీలించి వైద్య సిబ్బందిని అభినందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం మండల ప్రజలకు ఎంతగానో దోహదపడే ఈతవాగు బ్రిడ్జి నిర్మాణంపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేషన్ పనులను అతి త్వరలో పూర్తి చేసి పూర్తి వివరాలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రంకి రామారావు, గుండేపూడి భాస్కర్ రావు, చీమలమర్రి మురళీకృష్ణ, విజయ్ నాయుడు, జవ్వాది రవి, పోలిన లంక రాజు, పోలిన రాముడు, తాండవ రాయుడు, ఆవుల శ్రీనివాస్, ముమ్మినేని అరవింద్, నాని బాబు, రాజు, ఆలం ఈశ్వర్, గుండేపూడి సతీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ రామారావు జయంతి వేడుకలు

**బోనకల్,మే 28,(డీడీ9 వార్త) :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 103 వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్, స్వీట్లు పంచటం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మకు ప్రతీక, తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచం నలుమూలల విస్తరింపజేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని, తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ ని ఈ తెలుగు గడ్డ మరువదని అన్నారు.




ఎన్టీఆర్కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ జిల్లా రైతు సంఘం నాయకులు నందమూరి సత్యనారాయణ మాజీ తెలుగు యువత జిల్లా కార్యదర్శి, మైనేని రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొంగర జగన్మోహన్రావు, రావినూతల 12వ వార్డు మెంబర్ కట్టా శైలజ,మండల నాయకులు పాటిబండ్ల సుబ్బారావు, సంద్ర ప్రసాద్, బండి రామారావు కంచేటి వెంకటేశ్వర్లు,పులగం హనుమంత రావు,తూటిపల్లి శ్రీను, వెంకట్రావు, మల్లెబోయిన శేఖర్ బస్తాల బాబు, షేక్ ఇర్ఫాన్, షేక్ అఫ్రాన్, కొమ్మినేని వెంకటేశ్వరరావు పెరబత్తిని కృష్ణ, బూసి నారాయణ పాల్గొన్నారు.